ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.01.2025 సమయం. 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొద్దిసేపటి క్రితం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ సమీపంలోని చర్లపల్లి కొత్త టెర్మినల్ స్టేషన్ను ప్రారంభించారు.
2. ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు.
3. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఈరోజు న్యూఢిల్లీలో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సల్లివన్‌తో సమావేశం కానున్నారు.
4. 10 వ సిక్కు గురువు శ్రీ గురు గోబింద్ సింగ్ జయంతి సందర్భంగా ఈరోజు దేశవ్యాప్తంగా సిక్కులు ప్రకాష్ పర్వ ఉత్సవం జరుపుకుంటున్నారు.

PM:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ సమీపంలోని చర్లపల్లి కొత్త టెర్మినల్ స్టేషన్ను ప్రారంభించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్ను కొత్త కోచింగ్ టెర్మినల్ గా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ...బండి సంజయ్.... ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ... కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం, సహకారంతో వివిధ ప్రాజెక్టుల అమలుకు పరస్పర సహకారం అందించు కోవాలని సూచించారు. ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం 32 వేల కోట్ల రూపాయలను వివిధ ప్రాజెక్టుల కోసం తెలంగాణకు అందించిందన్నారు. 400 కోట్ల రూపాయల ఖర్చుతో ఈ పర్యావరణ అనుకూలమైన టర్మినల్ నిర్మించారు. ప్రయాణికుల సౌకర్యాలు పెంచడంతోపాటు సికింద్రాబాద్ కాచిగూడ స్టేషన్లలో ప్రయాణికుల రద్దీని ఇది తగ్గిస్తుందని భావిస్తున్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తో సహా అనేక మంది కేంద్ర మంత్రులు ఈ కార్యక్రమంలో వ్యక్తిగతంగా పాల్గొంటారు. విమానాశ్రయంలో ఉండే మాదిరి సౌకర్యాలు ఈ స్టేషన్లో కల్పించారని కొత్తగా నిర్మించిన నాలుగు ప్లాట్ ఫామ్ తో సహా తొమ్మిది ప్లాట్ ఫామ్ లు ఉంటాయని 20 సుధూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఈ స్టేషన్ ద్వారా ప్రయాణిస్తాయని అధికారులు తెలియజేశారు. ఔటర్ రింగ్ రోడ్డుకి సమీపంలో ఉండడంతో చర్లపల్లి స్టేషన్ వల్ల నగర శివారులలో నివసించే వారికి అత్యంత సౌకర్యం ఏర్పడనుంది కొత్తగా రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను కూడా ఈ సందర్భంగా నిర్మించారు. ప్రధానమంత్రి జమ్మూ రైల్వే డివిజన్ను కూడా ప్రారంభించి, వివిధ రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

ఎన్.ఎస్.డి.

రంగారెడ్డి – కిషన్ రెడ్డి

చర్లపల్లి రైల్వే టెర్మినల్ తెలంగాణ రాష్ట్రానికి వరం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రజా రవాణా, వస్తు రావాణాకు ఈ టెర్మినల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. చర్లపల్లి

రైల్వే టర్మినల్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా 1350 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కోసం 720 కోట్లు, నాంపల్లి రైల్వే స్టేషన్ కోసం 350 కోట్లు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నామన్నారు

(పిటిసీ)

**NIRMALA-BUDGET**

బడ్జెట్ ముందస్తు సంప్రదింపుల్లో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు 8వ దఫా చర్చలు జరిపారు న్యూఢిల్లీలో ఈవేళ కార్మిక సంఘాల ప్రతినిధులు భాగస్వాములతో ఆమె బడ్జెట్ గురించిన సంప్రదింపులు జరిపారు. 2025 26 కేంద్ర బడ్జెట్ సమర్పణ కి ముందు వివిధ వర్గాల సలహాలు సూచనలను స్వీకరించేందుకు ఆర్థిక మంత్రి ఈ సమావేశాల పరంపర జరుపుతున్నారు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక, పెట్టుబడి, ప్రజా ఆస్తుల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, కార్మిక మంత్రిత్వ శాఖల కార్యదర్శులు ప్రధాన ఆర్థిక సలహాదారు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఎన్.ఎస్.డి

PARACETAMOL:

జ్వరము నొప్పి తగ్గించేందుకు విస్తృతంగా ఉపయోగించే పెరాసిటమాల్ ఔషధం తయారీకి దేశీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరిచామని శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలియజేశారు. కేంద్ర పాశ శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన సమితి సిఎస్ఐఆర్ ఈ పరిజ్ఞానాన్ని అభివృద్ధిపరిచింది నిన్న న్యూఢిల్లీలో శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన విభాగం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మంత్రి ఈ సృజనాత్మక ఆవిష్కారం వల్ల భారత పెరాసిటమాల్ తయారీలో స్వావలం మన సాధించి ఔషధం తయారీకి అవసరమైన పదార్థాలను దిగుమతి చేసుకోవడంపై ఆధారం తగ్గుతుందని మంత్రి చెప్పారు.

ఎన్.ఎస్.డి

PM AYURVEDA:

కాగా, దేశంలో అత్యంత నిరుపేదలకు ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తీసుకుని రావడమే

తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని ప్రధానమంత్రి చెప్పారు. న్యూ ఢిల్లీ లోని రోహిణి లో కేంద్ర ఆయుర్వేద పరిశోధనా సంస్థలో కొత్త భవనం నిర్మాణానికి ప్రధానమంత్రి నిన్న శంఖుస్థాపన చేశారు. 185 కోట్ల రూపాయల ఖర్చుతో 2.92 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే ఈ కాంపస్ సంప్రదాయాన్ని సృజనాత్మకతను కలబోస్తుందని తెలిపారు.

ఎన్.ఎస్.డి.

**IMD WEATHER:**

ఉత్తర భారత దేశంలో తీవ్రమైన చలి, దట్టమైన పొగమంచుతో సాధారణ జన జీవనం అస్తవ్యస్తం అయ్యింది.  రానున్న 4-5 రోజుల్లో జమ్మూ కాశ్మీర్, లడఖ్, గిల్గిత్, బాల్టిస్థాన్, ముజఫరాబాద్‌లలో కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 4-5 డిగ్రీల సెల్సియస్ మేరకు తగ్గే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలియచేసింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, జార్ఖండ్, ఈశాన్య ప్రాంతాలలో రాగల 2 రోజుల పాటు రాత్రి, ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. వచ్చే 3-4 రోజుల్లో వాయువ్య, మధ్య, పశ్చిమ భారతదేశంలోని కనిష్ట ఉష్ణోగ్రతలలో గణనీయమైన మార్పు ఉండదని IMD తెలిపింది. ఇదిలా ఉండగా దేశ రాజధాని ప్రాంతంలో గ్రేడ్ రెస్పాన్స్ కార్యాచరణ ప్రణాళిక మూడవ దశను అమల్లోకి తీసుకువచ్చారు సవరించిన ఈ కార్యాచరణ ప్రణాళికకు, వాయు నాణ్యత సూచి స్థాయి మరింతగా పడిపోకుండా చూసేందుకు అమల్లోకి తీసుకువచ్చినట్లు ఉప కమిటీ తెలియజేసింది. ఉత్తర భారత దేశంలో దట్టమైన పొగమంచు కారణంగా దృగ్గోచరత తగ్గిపోయి అనేక రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నాయి.

జమ్మూ కాశ్మీర్లో భారీగా మంచు కురవడం తో 275 కిలోమీటర్ల పొడవైన జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిని వాహనాల రాకపోకలకు మూసివేశారు. జమ్మూ డివిజన్లో రాజోలి పుంచ్ సరిహద్దు జిల్లాలను కలిపే ప్రత్యామ్నాయ జాతీయ రహదారి అయిన మొగల్ రోడ్డును కూడా గత పది రోజులుగా మూసి ఉంచారు.

ఎన్.ఎస్.డి.

**US NSA:**

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఈరోజు న్యూఢిల్లీలో అమెరికా భద్రతా సలహాదారు జేక్ సల్లివన్‌తో సమావేశం  కానున్నారు. జాతీయ భద్రతా సలహాదారుల సమావేశంలో క్రిటికల్ ఆవిర్భావ సాంకేతిక పరిజ్ఞానం, మొదలైన ద్వైపాక్షిక అంశాలపై విస్తృతమైన చర్చలు జరుగుతాయి. గత వారం మీడియాతో విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అమెరికా జాతీయ భద్రతా సలహాదారు పర్యటన గురించి తెలియచేస్తూ, భారత అమెరికా దేశాల మధ్య నిరంతరాయంగా, సవివరంగా చర్చలు జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుత అమెరికా ప్రభుత్వం పదవీకాలం ముగింపు దశకు చేరుకున్నప్పటికీ, ఈ కాలంలో కూడా ఇటువంటి పర్యటనలు రెండు దేశాల మధ్య సంబంధాలను ప్రతిఫలిస్తుంది. కాగా, సల్లివన్ మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌తో సమావేశమయ్యారు. ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని కూడా ఆయన సందర్శిస్తారు.

ఎన్.ఎస్.డి.

**KERALA-MLA ARREST**

కేరళలోని నీలంబూరులో ఒక డివిజనల్ ఫారెస్ట్ అధికారిపై దాడికి సంబంధించి స్వతంత్ర ఎమ్మెల్యే పీవీ అన్వర్ ను పోలీసులు అరెస్టు చేశారు. ఒక నిరసన ప్రదర్శనలో భాగంగా డివిజనల్ అటవీ అధికారి కార్యాలయం పై దాడి చేసి ధ్వంసం చేసినందుకు పోలీసులు ఎమ్మెల్యే, మరొక పదకొండు మంది పైన కేసు నమోదు చేశారు. ఏనుగు దాడిలో గిరిజన యువకుడు మరణించడం పైన డెమొక్రటిక్ మూవ్మెంట్ ఆఫ్ కేరళ పార్టీ కి చెందిన అనేకమంది నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నారు. 14 రోజులపాటు న్యాయ నిర్బంధానికి పంపిన ఎమ్మెల్యేను దావనూరు జైలుకి తరలించారు. నీలంబూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన పి.వి అన్వర్ ఇటీవల అధికార ఎల్డిఎఫ్ నుంచి వేరుపడ్డారు.

ఎన్.ఎస్.డి.

**KERALA - BUS ACCIDENT**

Keralaలోని ఇడుక్కి జిల్లాలో ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మరణించారు. Pulluparaలో ఒక బస్సు అదుపు తప్పి లోయలో పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. తమిళ్ నాడులోని తంజావూర్ కి విహార యాత్రకి వెళ్లి తిరిగివస్తున్న వారు బస్సులో ప్రయాణిస్తున్నారు. బస్సు బ్రేక్స్ ఫెయిల్ అయినట్లు తెలుస్తోంది. గాయపడ్డవారిని ముందకాయం ఆసుపత్రిలో చేర్చారు.

ఎన్.ఎస్.డి.

**PAKISTAN- BALOCH ATTACK**

పాకిస్తాన్లోని బలూచిస్తాన్లో ఈరోజు సైన్యానికి చెందిన వాహనాలపై జరిగిన దాడిలో కనీసం 47 మంది భద్రత సిబ్బంది మరణించారు 30 మంది గాయపడ్డారు. బాలుచ్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఆత్మాహుతి దళం ఈ దాడి జరిపినట్లు తెలుస్తోంది. ఐదు బస్సులు ఏడు సైనిక వాహనాలతో కూడిన ఈ 13 వాహనాల శ్రేణి కరాచీ నుంచి బలుచిస్తాన్ దక్షిణ ప్రాంతంలోని తుర్బత్ లో ఫ్రాంటియర్ కోర్ కేంద్ర కార్యాలయానికి వెళుతుండగా ఈ దాడి జరిగింది. ఒక బస్సు పూర్తిగా ధ్వంసం అయిందని మిగిలినవి పాక్షికంగా ధ్వంసం అయ్యాయని బలోచ్ లిబరేషన్ ఆర్మీ ప్రకటించింది. పాకిస్తానీ దళాలు అమాయకులైన బలుచ్ ప్రజలను చిత్రవధలు పెడుతున్నారని అనేకమంది జాడ లేకుండా మాయమయ్యారని సంస్థ ఆరోపిస్తోంది.

ఎన్.ఎస్.డి.

**EUROPE- SNOW**:

యూరప్ లో యునైటెడ్ కింగ్డమ్ జర్మనీలో భారీ మంచు కురవడంతో విమాన సేవలకు అంతరాయం కలిగింది యునైటెడ్ కింగ్డమ్ లో అనేక విమానాశ్రయాలు భారీగా మంచు కురవడంతో నిన్నటి నుంచి తమ రన్ వేలు మూసివేశాయి. ఉత్తర ద్వీప ప్రాంతాల్లో స్కాట్లాండ్లో అధిక భాగాల్లో కూడా అనేక ప్రాంతాలు మంచు కింద మునిగి ఉన్నాయని వాతావరణ శాఖ

హెచ్చరించింది. బర్మింగ్ హాం, manchester, liverpool విమానాశ్రయాలను నిన్న ప్రతికూల వాతావరణం కారణంగా తాత్కాలికంగా మూసివేసారు. జర్మనీలోని ఫ్రాంక్ ఫర్ట్ విమానాశ్రయంలో 120 విమాన సేవలను రన్వే పై మంచు కారణంగా రద్దు చేశారు.

ఎన్.ఎస్.డి.

**PUNJAB-PRAKASH PURB**

10 వ సిక్కు గురువు శ్రీ గురు గోబింద్ సింగ్ జయంతి అయిన ప్రకాష్ పర్వ సందర్భంగా పంజాబ్ లో గురుద్వారాలను పువ్వులతో అలంకరించారు. దేశ విదేశాల నుంచి వచ్చిన భక్తులు అమృత్సర్ లోని శ్రీ హర మందిర్ సాహిబ్ లో 10వ గురువుకు నివాళి అర్పిస్తున్నారు. పవిత్ర శబ్ద కీర్తన్ ఆలకించడంతో పాటు లంగర్ ద్వారా సామోహిక అన్నదానాలు చేస్తున్నారు.

Biharలో శ్రీ గురు గోబింద్ సింగ్ జీ 358వ జయంతి సందర్భంగా పాట్నా సాహిబ్ గురుద్వారాలో వేలాది మంది ప్రార్థనలు చేస్తున్నారు. ప్రధాన కార్యక్రమం Khalsa Panth వ్యవస్థాపకుడైన గురు గోబింద్ సింగ్ జీ జన్మస్థలం Takht Shri Hari Mandir Sahibలో జరుగుతోంది. ఈ అర్ధ రాత్రి బాణసంచతో ప్రకాష్ ఉత్సవ్ జరుపుకుంటారు. గురు గోబింద్ సింగ్ జీ ప్రకాష్ పర్వ్ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి సిక్కులకు శుభాకాంక్షలు తెలియచేశారు.

ఎన్.ఎస్.డి.

**DAY PM - RAILWAY PROJECTS**

Prime Minister Narendra Modi today inaugurated and laid the foundation stone of various railway projects via video conferencing. In a key move to further boost connectivity in the region, the Prime Minister inaugurated the new Jammu Railway Division. Creation of the Jammu Railway Division will significantly benefit Jammu and Kashmir and surrounding regions, fulfilling the long pending aspiration of the people. It comprises of Pathankot - Jammu - Udhampur - Srinagar - Baramulla, Bhogpur Sirwal - Pathankot, Batala - Pathankot and Pathankot to Joginder Nagar sections. It will also create employment opportunities, infrastructure development, promote tourism and lead to overall socio-economic development of the region.

Prime Minister Modi also inaugurated the Charlapalli New Terminal Station in Telangana and laid the foundation stone of Rayagada Railway

Division Building of East Coast Railway. Charlapalli New Terminal Station in the Medchal-Malkajgiri District has been developed as a new coaching terminal along with provision of second entry with a cost of around 413 crore rupees. This environment friendly terminal, having good passenger amenities, will ease congestion on the existing coaching terminals in the city like Secunderabad, Hyderabad and Kacheguda. The Rayagada Railway Division Building of East Coast Railway will improve connectivity in Odisha, Andhra Pradesh and nearby areas and lead to overall socio-economic development of the region.

Speaking on the occasion, the Prime Minister said the launch of rail infrastructure projects in Jammu-Kashmir, Telangana and Odisha will promote tourism and add to socio-economic development in these regions. He added that the country is engaged in achieving the resolution of a developed India and for this, the development of Indian Railways is very important. He also said, the last decade has been the decade of visible transformation of Indian railway and it has changed the image of the country. He highlighted that the government is taking forward the development of railways on the four parameters of modernization of infrastructure, modern facilities to railway passengers, railway connectivity in every corner of the country and job creation and supporting industries. Mr. Modi said today India is close to 100 percent electrification of railway lines.

**(BYTE- PM)**

On the occasion, Union Railways Minister Ashwini Vaishnaw said that creation of the Jammu Railway Division will help in development of new facilities in Jammu and Kashmir and promote tourism. Chief Minister of Odisha Mohan Charan Majhi, Jammu and Kashmir CM Omar Abdullah, Telangana Chief Minister Revanth Reddy and others also spoke on the occasion.

**NIRMALA-BUDGET**

Union Finance and Corporate Affairs Minister Nirmala Sitharaman chaired the eighth Pre-Budget consultation with the stakeholders and representatives from the trade unions in New Delhi today. The meeting was held ahead of the presentation of Union Budget 2025-26.

The meeting was attended by Union Minister of State for Finance Pankaj Chaudhary, Secretaries of Finance, Department of Investment and Public

Asset Management, Department of Economic Affairs, Labour Ministry, and Chief Economic Adviser.

**PARACETAMOL-SINGH**

Science and Technology Minister Dr. Jitendra Singh today announced that Council of Scientific and Industrial Research-CSIR has developed an indigenous technology to produce Paracetamol, a widely used pain reliever and fever reducer drug. Addressing the Foundation Day of the Department of Scientific and Industrial Research in New Delhi, he said that this innovation aims to make India self-reliant in paracetamol manufacturing and reducing dependence on imported ingredients to make this drug.

Dr Singh also highlighted that there has been a series of indigenous developments like India's 1st Indigenously developed Antibiotic-Nafithromycin to treat both atypical and typical drug-resistant bacteria.

**PM - AYURVEDA RESEARCH INSTITUTE**

Prime Minister Narendra Modi laid the foundation stone for the new building for the Central Ayurveda Research Institute at Rohini, New Delhi yesterday virtually. The new state-of-the-art building will be constructed at the cost of around 185 crore rupees. The 2.92 acre facility will combine tradition and innovation, offering new opportunities for holistic healing, specialized clinics, and skill development. In his address, Mr Modi emphasised the government's focus on making healthcare accessible to the poorest of the poor. Prime Minister said that the government is also promoting traditional Indian medicine systems like AYUSH and Ayurveda. He said that over the past decade, the AYUSH system has expanded to more than 100 countries. Mr Modi highlighted that the first World Health Organization (WHO) institution related to traditional medicine is being established in India. He added that a few weeks ago, he inaugurated the second phase of the All India

Institute of Ayurveda. Prime Minister said India has potential to become the world's health and wellness capital. Mr Modi said that the day is not far when, the world will adopt "Heal in India" as a mantra like "Make in India."

Speaking at the event, Prataprao Jadhav, Union Minister of State (Independent charge), Ministry of Ayush, expressed his gratitude to the Prime Minister for his leadership. He said this facility will drive forward research and quality healthcare, making a lasting impact on millions of lives across the country.

**IMD-WEATHER**

Cold wave conditions continue to sweep North India. India Meteorological Department (IMD) has said that minimum temperatures in Jammu and Kashmir, Ladakh, Gilgit, Baltistan, and Muzaffarabad are likely to witness a gradual fall of 4-5 degrees Celsius in the coming 4-5 days. IMD has forecast heavy rainfall accompanied by thunderstorms and lightning in isolated parts of Himachal Pradesh today. Dense fog conditions are likely to prevail in Punjab, Haryana, Chandigarh, Delhi, Uttar Pradesh, Rajasthan, West Bengal, Sikkim, Bihar, Jharkhand, and the northeastern regions during the night and morning hours for the next 2 days. IMD said there will be no significant change in minimum temperatures across northwest, central, and western India during the next 3-4 days.

**KERALA-MLA ARREST**

In Kerala, Independent MLA PV Anvar was arrested last night following his alleged involvement in an attack on a Divisional Forest Office at Nilambur yesterday. The Police had slapped a case against the MLA and 11 others belonging to Democratic Movement of Kerala after they vandalised the DFO Office during a protest march, after a tribal youth was killed in an elephant attack. He was remanded to judicial custody for 14 days and has been lodged in Thavanoor jail. P V Anvar, who represents the Nilambur constituency in the state assembly, recently broke away from the ruling LDF.

**KERALA - BUS ACCIDENT**

In Kerala, four persons incuding two women were killed when a State Road Transport Corporation bus lost control and plunged into a gorge at Pullupara in Idukki district this morning.

Several persons injured in the mishap have been admitted to a hospital at Mundakkayam. The bus was carrying a group of tourists from Mavelikkara, who were returning from a trip to Thanjavur in Tamil Nadu.

Brake failure is believed to have caused the accident.

**PAKISTAN- BALOCH ATTACK**

In Pakistan, atleast 47 security personnel were killed and more than 30 others injured in the Baloch Liberation Army's (BLA) Fidayee unit's suicide attack on a Pakistani army convoy near Turbat in southern Balochistan on Saturday. The target included a convoy of 13 vehicles, including five buses and seven military vehicles, heading from Karachi to the Frontier Corps (FC) headquarters in Turbat. The BLA claimed that one bus was completely destroyed, others were partially disabled and one military vehicle was demolished in the blast.

The BLA has accused Pakistani forces of torturing innocent Baloch people, opening fire, and forcibly disappearing many individuals. Meanwhile, the authorities initially said that there were 11 fatalities in the Turbat suicide attack on the FC convoy. However, the authorities have not released any new updates since the statement issued by BLA.

**EUROPE- SNOW**

In Europe, Heavy snowfall has affected air travel in the United Kingdom and Germany. A number of airports in the UK closed their runways yesterday due to heavy snow and ice. Many areas of UK were under snow and ice warnings, including most of Northern Island, the majority of Scotland and a large part of central and northern England. A yellow rain warning has been issued for almost all of Wales.

Several airports including the Manchester Airport, Liverpool's John Lennon Airport, and Birmingham Airport were temporarily shut down yesterday following the adverse weather conditions. Meanwhile, the Frankfurt Airport in Germany cancelled 120 of its 1,090 planned takeoffs and landings yesterday due to clearance work on runways and reduced visibility. Restrictions were imposed on flight operations at Munich Airport, where only one runway was open. Germany's weather service has issued black ice warnings for people, advising them to stay home where possible.